SRI CHITTEM NARSI REDDY MEMORIAL

# GOVT. DEGREE COLLEGE .

NARAYANPET DIST-509120

**3056**

# DEPT. OF TELUGU

# STUDENT STUDY PROJECT

# RECORD

Scanned with OKEN Scanner

# SCNM GOVERNMENT DEGREE COLLEGE, NARAYANPET-509210

## STUDENT STUDY PROJECT

GROUP : BCom (CA) 3rd year e/m.

NAME OF THE DEPARTMENT : Telugu.

ACADEMIC YEAR : 2022–2023.

| S.No | Study Project Title | Name of the Guide | Name of the Student | Submission Date | Remarks |
|---|---|---|---|---|---|
| 1. | కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర | పి. వెంకటయ్య. | బి. శాంతి.<br>వి. స్వాతి.<br>యమ్. గీత<br>జ్యోతి<br>కె. అనిల్ కుమార్. | 05-4-202 | |

Signature of the Guide

Dept. of HOD

PRINCIPAL
Sri Chittem NarsiReddy
Memorial Govt. Degree College
NARAYANPET - 509 210
Dist. T.S.


# తెలుగు పరికల్పన పని - 2022 - 2023

## శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల - నారాయణపేట - 509210.

అంశం :- కాళోజీ నారాయణరావు జీవిత చరిత్ర

| క్రమ సంఖ్య | విద్యార్థి పేరు | హాల్ టికెట్ నంబరు |
|---|---|---|
| 1 | బి. కావేరి | 210330564051005 |
| 2. | బి. స్వాతి | 210330564051092 |
| 3. | యమ్. గీత | 210330564051061 |
| 4. | జ్యోతి. | 210330564051032 |
| 5. | కె. అనిల్ కుమార్ | 210330564051034. |
| 6. | | |

Scanned with OKEN Scanner



# కాళోజీ నారాయణరావు

ప్రజాకవి రఘువీర్ నారాయణ్ లక్ష్మీకాంత్ శ్రీనివాసరాం
రాజా "కాళోజి సెప్టెంబరు 9, 1914- నవంబరు 13, 2002)
కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ లేదా కాళన్న"గా
సుపరిచితులు. అతను తెలంగాణా ప్రజల ప్రతి ఉద్యమం
గొంతుక ప్రతిధ్వనిగా కొనియాడబడుతాడు. అతను రాజకీయ
సాంఘిక చైతన్యాల సమాహారం. కవిత్వం వ్రాసిన ప్రజాకవి
'కులపడిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది.
మొత్తంగా తెలంగాణా జీవిత చలనశీలి కాళోజి. ప్రశ్నే,
'ర్థలు కాకుండా బతకంతా తెలంగాణా కిచ్చిన మహనీయుడు,
పాలకుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి,
రాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు.
అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా
ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ
అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు.
ఆ జన్మదినాన్ని తెలంగాణా ప్రభుత్వం తెలంగాణా

Scanned with OKEN Scanner

ఇలా దినోత్సవంగా. చేసి గౌరవించింది.

## జీవిత విశేషాలు

బీజాపూర్ జిల్లా లోని రట్టిహళ్లి గ్రామంలో జన్మించాడు. ఇతని తల్లి రమాబాయమ్మ, కన్నడిగుల ఆడపడుచు. తండ్రి కాళోజీ రంగారావు మహారాష్ట్రీయుడు.

కాళోజీ తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు భాషల్లో చలంతంగా ప్రఖ్యాతిగాంచాడు. రాజకీయ వ్యంగ్య కవిత్వం రాయడంలో కాళోజీ దిట్ట. నా గొడవ పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడు. తెలంగాణా ప్రజల ఆర్తి, ఆవేదన, ఆగ్రహం అతని గేయాల్లో రూపు కడతాయి. బీజాపూర్ నుంచి వరంగల్ జిల్లాకు తరలివచ్చిన కాళోజీ కుటుంబం మడికొండలో స్థిరపడింది.

ప్రాథమిక విద్యానంతరం హైదరాబాదు పాతబస్తీలోని చౌమహాల న్యాయపాఠశాలలో కొంతకాలం అటు తరువాత సిటీ కాలేజీ లోనూ, హన్మకొండ లోని కాలేజియేట్ ఉన్నత పాఠశాల లోనూ చదివిన కాళోజీ, మెట్రిక్యులేషను పూర్తిచేశాడు. 1939 లో హైదరాబాదులో ఉన్నత న్యాయస్థానానికి అనుబంధంగా ఉన్న న్యాయ కళాశాల నుంచి న్యాయశాస్త్రంలో పట్టా పొందాడు. 1930 నుంచే

కాళోజీ గ్రంథాలయోద్యమంలో ఎంతో చురుగ్గా పాల్గొన్నాడు.

## వ్యక్తిగత జీవితం

కాళోజీ జన్మించిన అయిదారు నెలలకే రమాబాయమ్మ చనిపోవటంతో అన్నే అమ్మగా మారి తమ్ముడు కాళోజీని పెంచి పెద్దచేసాడు. అతని అన్న కాళోజీ రామేశ్వరరావు ఉర్దూ కవి. తమ్ముడికన్నా అన్న ఆరు సంవత్సరాలు పెద్ద. కాళోజీ రామేశ్వరరావు షాద్ పేరుతో ఉర్దూ కవిత్వం రాసాడు. తమ్ముడి హైపర్‌యాక్టివేతనం వల్ల అతని ప్రతిభ వెనకబడిపోయినా వాళ్ళిద్దరూ అన్యోన్యంగా బతికారు. న్యాయ శాస్త్రం చదివుండి కాళోజీ ఏనాడూ రూపాయి సంపాదించకపోయినా అతనే ఇల్లు గడుపుతూ వచ్చాడు. ఒకవిధంగా తండ్రి తర్వాత తండ్రిలా సాకుతుంటూ వచ్చాడు. 1996లో రామేశ్వరరావు చనిపోయినప్పుడు, నేను నా ఆరవయేట మా అన్న భుజాల మీదికెక్కినాను, అతను మరణించేదాకా దిగలేదు. నేను అతను భుజాల మీదికి ఎక్కడం గొప్ప కాదు. 70 ఏళ్ళ వరకూ అతను నన్ను దించకుండా ఉంచడం గొప్ప అన్నాడు.

## రాజకీయ జీవితం

అతను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యునిగా 1958 నుంచి 1960 వరకు పని చేసారు. రెండేళ్ళు ఏ పార్టీకి చెందని స్వతంత్ర సభ్యుడిగా ఉన్నాడు. అతను ఆంధ్ర సారస్వత పరిషత్

వ్యవస్థాపక సభ్యుడు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీలో సభ్యుడు. అతను తెలంగాణా రచయితల సంఘం అధ్యక్షునిగా-గా ఉన్నారు. 1977లో సత్తుపల్లి (ఖమ్మం జిల్లా) నుండి స్వతంత్ర అభ్యర్థిగా నాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పై పోటీ చేసాడు కాని ఓడిపోయాడు.

## పురస్కారాలు, గౌరవాలు

- 1992 లో పద్మవిభూషణ్ - భారత రెండవ అత్యున్నత పౌర పురస్కారం
- 1972లో తామ్రపత్ర పురస్కారం.
- 1968లో జీవన గీత రచనకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనువాద పురస్కారం.
- బూర్గుల రామకృష్ణారావు మెమోరియల్ మొదటి పురస్కారం
- ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంచే 1981లో సత్కారం
- "ప్రజాకవి" బిరుదు
- ఆంధ్రప్రదేశ్‌లో అనేక సాహితీ సంస్థలచే సన్మానాలు
- రామినేని ఫౌండేషన్ అవార్డు
- గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు
- కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు 1992లో డాక్టరేట్ ప్రదానం చేసారు.
- 1996లో సహృదయ సాహితీ విశాఖ వారి గురజాడ అవార్డు
- 1996లో కళాసాగర్ మద్రాస్ వారి విశిష్ట పురస్కారం.

## జాం జమానాలు:-

తెలంగాణాల నిజాం జమానాల నెలకొన్న ఇబ్బందికర స్థితులను సాహసికంగా ఎదిరించిండు.

ఆర్యసమాజ్ సభలు, ఊరేగింపులు, కాంగ్రెస్, కమ్యూనిస్టుల ర్యకలాపాల రచయితల సభలు అన్నీ కాళోజి భాగం పంచినయి. సహా యువకుల్ని చైతన్యంలోకి మళ్ళించేటోడు. గాంధీ అహింసావా-న్నో సిరసావహించినా అవసరాన్ని బట్టి ప్రతిహింసను కూడా వ్యాఖ్యానించిండు.

నిజాం కు వ్యతిరేకంగా తీవ్ర స్వరంతో కవితలు రాసిండు. నిజాం ప్రభుత్వాన్ని తన సహజ శైలిల తూర్పారబట్టిండు.

## రచనలు

తను మరాఠీ, ఇంగ్లీషు, ఉర్దూ భాషల్లో పండితుడు. ఎన్నో ఇతర గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు.

1. అణా కథలు
2. నా భారతదేశయాత్ర
3. పార్థివ వ్యయము
4. కాళోజి కథలు
5. నా గొడవ
6. జీవన గీత
7. తుదివిజయం మనది
8. తెలంగాణా ఉద్యమ కవితలు
9. ఇది నా గొడవ.

Scanned with OKEN Scanner

బాపూ! బాపూ! బాపూ!!!
1943 లోనే అతను కథల్ని "కాళోజీ కథలు" పేరుతో అప్పట్లో
హైదరాబాదులోని ఆంధ్ర పబ్లిషింగ్ కంపెనీకి చెందిన ఆణాగ్రంథ-
మాలి సంస్థ తన పద్యాలుగా ప్రచురణగా ప్రచురించింది.

## తెలంగాణా వాదం

నిజాం నిగ్రహించి కాళోజీకి వరంగల్ నగర బహిష్కారం
విధించింది. కాళోజీ మరింత తీవ్రంగా అంకిత భావంతో అక్షరం
సాధించింది. 1939 ల, 1943 ల రెండు సార్లు జైలుకి పోవాల్సివచ్చింది.
ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు పాములపర్తి సదాశివరావుతో
కలిసి తెలంగాణా ప్రత్యేక సంచిక వెలువరించాడు. విశాలాంధ్ర
కావాలనే అన్నాడు. తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాన్ని
నిరసిస్తూ ప్రత్యేక తెలంగాణా కావాలని అన్నాడు.
ఆంధ్ర జనసంఘం, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్రమహాసభ
తెలంగాణా రచయితల సంఘం సంస్థల నిర్మాణాలలో కాళోజీ
భాగం ఉంది.
పి.వి.నరసింహారావు లాంటి ఎందరికో అతను సాహిత్యాంల,
రాజకీయాల్లో మార్గదర్శనం చేశాడు.
విశాలాంధ్ర సమస్యలు గమనించి అతను 1969 లో ప్రత్యేక
తెలంగాణా ఉద్యమంలో కలిశాడు.
అన్ని సందర్భాలల్లో అసలుసిసలైన తెలంగాణావాదిగా
జీవించాడు.

Scanned with OKEN Scanner

# SCNM GOVERNMENT DEGREE COLLEGE, NARAYANPET-509210

## STUDENT STUDY PROJECT

GROUP : BZC

ACADEMIC YEAR : 2022 - 23

NAME OF THE DEPARTMENT : Telugu

| S.No | Study Project Title | Name of the Guide | Name of the Student | Submission Date | Remarks |
|---|---|---|---|---|---|
| 1. | కోవిడ్ - 19. | K. అశోక్ కుమార్ | అంజలి<br>O. అనిత<br>అన్నపూర్ణ<br>సాయిలు<br>ఐశ్వర్య<br>కావేరి | 05-4-2023 | |

Signature of the Guide

Dept. HOD

PRINCIPAL
Sri ... NarsiReddy
Memorial Govt. Degree College
...PET - 509 210

Scanned with OKEN Scanner

# Covid-19

## కోవిడ్-19

ఏమి తెలుసుకోవాలి
మరియు ఏమి చేయాలి.

### ఏమి తెలుసుకోవాలి :-

కోవిడ్-19 అనేది కొత్త శ్వాసకోశకు సంబంధించిన అనారోగ్యం, ఇది వ్యక్తుల నుండి వ్యక్తులకు, ముఖ్యంగా కలుషితమైన వస్తువుల ద్వారా వ్యాపిస్తుంది. 80 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మరియు ఇతర వైద్య పరమైన సమస్యలు ఉన్నవారిలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. జ్వరం, పొడిదగ్గు మరియు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు ఉంటాయి. ప్రస్తుతానికి ఎటువంటి వ్యాక్సిన్ లేదా చికిత్స లేదు.

### ఏమి చేయాలి :-

అందరూ :-

- తరచుగా చేతులు కడగండి లేదా చేతిపై శానిటైజరని ఉపయోగించండి.
- దగ్గు మరియు తుమ్ములు వస్తే చేతిరుమాలు అడ్డు పెట్టుకోండి.
- అనారోగ్యంగా ఉన్నప్పుడు ఇంటిలో ఉండండి.
- మీకు రెండు రోజుల కంటే ఎక్కువ Covid-19 లక్షణాలు ఉంటే వైద్య సహాయాన్ని పొందండి.

వృద్ధులు (ముఖ్యంగా 80+) మరియు మధుమేహం. ఊపిరితిత్తుల వ్యాధి మరియు గుండె జబ్బులు వంటి ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు :-

* అధిక రక్తపోటు లేదా మధుమేహం ఔషధాలు వంటివి మూడు నెలల పాటు సరిపోయే విధంగా ఉంచుకోండి.

* రద్దీ ప్రదేశాలు, సముద్రయాత్రలు మరియు అవసరం లేని విమాన ప్రయాణాలకు దూరంగా ఉండండి.

* వీలైనంత వరకు ఇంటిలో ఉండండి మరియు పబ్లిక్ ప్రదేశాలలో ఉన్నప్పుడు ఇతరుల నుండి 6 అడుగుల దూరంలో ఉండడానికి ప్రయత్నించండి.

## కోవిడ్ పరీక్ష ఎప్పుడు చేయించుకోవాలి?

ఈ క్రింది లక్షణాలు 2 లేదా 3 రోజులు కొనసాగినప్పుడు.

* దగ్గు
* జలుబు
* ఒళ్ళు నొప్పులు / ఎక్కువ అలసట
* నోటి రుచి, వాసన పోవటం
* విరేచనాలు

ఆలస్యం చేయొద్దు. వెంటనే దగ్గరిలో ఉన్న పరీక్ష కేంద్రంలో కోవిడ్ పరీక్ష చేయించుకోండి.

Scanned with OKEN Scanner

## కరోనాను అరికట్టడానికి సూచనలు :-

## Covid - 19

**దూరంగా ఉండండి.**

జలుబు, ఫ్లూ వంటి లక్షణాలు ఉన్నవారి నుండి దూరంగా ఉండండి.

**అడ్డు పెట్టుకోండి.**

మీరు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటికి, ముక్కుకు టిష్యూ లేదా బట్టను అడ్డుపెట్టుకోండి.

**మూసుకోండి.**

మీ కళ్ళను, ముక్కును, ముఖాన్ని తాకడం మూసుకోండి.

**క్రిమిసంహారం చేయండి.**

మీరు తరచుగా తాకే వస్తువులను వాడే ప్రదేశాలను క్రిమి సంహారక స్ప్రేలతో శుభ్రపరచండి.

**తరచుగా చేతులు కడుక్కోండి.**

మీ చేతులను తరుచుగా సబ్బుతోనూ, నీళ్ళతోనూ కనీసం 20 సెకండ్ల వరకు కడుక్కోండి. ముఖ్యంగా టాయిలెట్ వెళ్ళాక, తినేముందు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ముక్కు చీదిన తరువాత శుభ్రం చేసుకోవడం అవసరం. ఆల్కహాల్ ఆధారిత సానిటైజర్లతో కూడా శుభ్రం చేసుకోవచ్చు.

Scanned with OKEN Scanner

## * కరోనా * కాటేస్తున్న *

- బతికుంటే బలుసాకు తిని బతుకొచ్చు, బయట తిరిగి కరోనా తెచ్చుకోకు.
- దేశమంతటా లాక్‌డౌన్, కరోనా నువ్విక డౌన్ డౌన్
- షేక్‌హాండులు వద్దు, నమస్కారమే ముద్దు
- ఇంట్లో ఉంటే జనాభా లెక్కల్లో ఉంటావ్, బయట తిర్గితే కరోనా లెక్కల్లో ఉంటావ్.
- చేతిలో చెయ్యేయక చెప్పు బావా, దూరాన నిలబడి మాటాడు బావా.
- ఇంటిపట్టునే ఉండు, కరోనా రోగం కనిపెట్టు.
- ఊరు దాటితే కాడు రమ్మంటుంది.
- బయట తిర్గితే కోరి కరోనా తెచ్చుకున్నట్టు.
- ఇల్లు ముద్దా, స్మశానం ముద్దా

జనాన్ని గుమిగూడనీయకు, ఇటలీ పరిస్థితి దరిచేరనీయకు.

# కరోనాపై వేమన శతకం

చేతిలోన శ్రావు చెవిపైకి ఒక మాస్కు
చెంతనెపుడు మంచి శానిటైజర
ఉండినంతగాని బయటకి పోరాదు
విశ్వదాభిరామ వినురవేమ!

రెండు చేతులెత్తి నిండైన దండంబు
నేర్పు తెలిది పెట్టు నేటుగాను
షేకు వద్దండు అనుచు చేతులనే కలుపకు
విశ్వదాభిరామ వినురవేమ!

ఎంతవారలైన ఎదురుపడిన గాని
దూరముండు దరిచేర బోకు
వారి తుమ్ము దగ్గు వారణాస్త్రము నమ్ము
విశ్వదాభిరామ వినుర వేమ!

Scanned with OKEN Scanner

ముందు లేదు దీని మర్మమ్ముల చూడగా
బాల వృద్ధులకును ప్రాణ భయము
శుద్ధి శ్రద్ధ ఒకటె దీని నాప గలదు
విశ్వదాభిరామ వినుర వేమ!

## ఎటువంటి ఆహారం తీసుకోవాలి ?

- రోజూ తినే సమతుల్య ఆహారం (శాకాహారం, మాంసాహారం ఏదయినా సరే)
- నీళ్ళు ఎక్కువగా తాగండి.
- విరేచనాలు అవుతుంటే ఉపశమనం కలిగించే ఆహారం తీసుకోండి. ఉప్పు, పంచదార, నిమ్మకాయ. రసం వేసిన నీళ్ళు తరచూ తాగండి.
- నీరసంగా ఉంటే డాక్టర్ని సంప్రదించి బలవర్ధకమయిన ఆహారం తీసుకోండి.

Scanned with OKEN Scanner

# SCNM GOVERNMENT DEGREE COLLEGE, NARAYANPET-509210

## STUDENT STUDY PROJECT

GROUP : BSC- BZC- Elm

NAME OF THE DEPARTMENT : Telugu

ACADEMIC YEAR : 2023-2024

| S.No | Study Project Title | Name of the Guide | Name of the Student | Submission Date | Remarks |
|---|---|---|---|---|---|
| 1) | బతుకమ్మ సంబరాలు | | → K. Akhila 23033056445 1031<br>→ B. Jyothi 230330564451012<br>→ T. Radha 230330564452017<br>→ S. Radhika 230330564452014<br>→ B. Prakruthi 230330564451008 | 09-09-23 | |

Signature of the Guide

Dept. of HOD

PRINCIPAL
Sri Chinnam NarsiReddy Memorial Govt. Degree College
NARAYANPET - 509 210
Narayanpet Dist. T.S

Scanned with OKEN Scanner

# తెలుగు పరికల్పన

శ్రీ చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

నారాయణపేట – 509210

అంశము :- బతుకమ్మ

| క్రమసంఖ్య | విద్యార్థి పేరు | హాల్ టికెట్ నంబర్ |
|---|---|---|
| 1 | K. Akhila | 230330564451031 |
| 2 | B. Jyothi | 230330564451012 |
| 3. | T. Radha | 230330564452017 |
| 4. | S. Radhika | 230330564452014 |
| 5 | B. prakruthi | 230330564451008 |

K. Akhila

BZC– 1st year E/M

230330564451031

Scanned with OKEN Scanner

## బతుకమ్మ పండుగ

* తెలంగాణ పేరు చెప్పగానే గుర్తుకువచ్చే పండుగ బతుకమ్మ ఇది పూలజాతర. "సెప్టెంబర్" లేదా "అక్టోబర్" నెలలో వచ్చే "భాద్రపదశుద్ధ" "పాడ్యమి" మొదలుకొని తొమ్మిది రోజుల వరకు ...జుకో తీరున బతుకమ్మను పూలతో పేర్చి జరిపే పండుగ. ...ది తెలంగాణకు మాత్రమే సంబంధించిన పండుగ.

### ...తుకమ్మ :-

ప్రకల్పన పరికల్పన

...ల ఎన్నో చరిత్ర ఉన్న ఈ పండుగ వెనుక కూడా అనేక కథలున్నాయి. ...ళరాజు అనే ధర్మాంగదునికి వందమంది కుమారులు పుడతారు. ...రందరూ యుద్ధంలో మరణిస్తారు. చాలాకాలం తర్వాత లక్ష్మీదేవి ...ుగ్రహంతో వారికి ఓ ఆడపిల్ల పుడుతుంది. పుట్టుక పుట్టుక పుట్టిన ...కు బతుకమ్మ అని పేరు పెట్టి, నిండు నూరేళ్ళు బతకాలని ఆ ...కను అందరూ ఆశీర్వదిస్తారు.

గునుగు, చామంతి, ఆకు చామంతి, తంగేడు, కట్ల, పట్టుకాలి, ఎర్ర-గన్నేరు, పచ్చగన్నేరు, రుద్రాక్ష, బీర, గుమ్మడి, బంతి, ముద్దబంతి లాంటి రకరకాల పూవులను సేకరించి రంగులు రంగులుగా పేర్చి పైన ...పు ముద్దను నిలిపి గౌరీదేవిగా కొలుస్తారు.

### ...ల బతుకమ్మ :-

...కు ఒకటి, రెండు రోజుల ముందు సద్దుల బతుకమ్మను జరుపుకొంటారు. ...జు కుటుంబ సభ్యులంతా ఇంట్లోనే ఉంటారు. బతుకమ్మను పెద్దగా పేర్చుకుంటారు. కొత్త బట్టలు కట్టుకుంటారు. ఆడబిడ్డలను, బంధువులను పిలుచుకుంటారు.

జొన్నపిండి, మక్కపిండి, బెల్లం, పెసరపిండి, నెయ్యితో చేసిన మలీద, సత్తుపిండి, దోసకాయ, పెసరపప్పు, బెల్లంతో సద్దులను తయారుచేస్తారు.

Scanned with OKEN Scanner

* చెరువు దగ్గర బతుకమ్మలను ఉంచి మరొకసారి ఆడుకుని చెరువులో సాగనంపుతారు.

* మోకాలిలోతు నీటివరకు వెళ్ళి నీటిపై బతుకమ్మను ఉంచి ఏమాత్రం చెదరకుండా ఒడుపుగా వదిలి ఇత్తడి తాంబూళాన్ని పక్కకు తప్పిస్తారు.

## రోజుకో తీరు :-

తొమ్మిదిరోజులు తొమ్మిది పేర్లతో బతుకమ్మను పిలిచి కొలుస్తారు. తొమ్మిది రకాల ఫలహారాలను సమర్పిస్తారు.

మొదటిరోజు మహాలయ అమావాస్య (పెత్రమాస) నాడు పెద్దలకు బియ్యం ఇచ్చినరోజు బతుకమ్మను పేరుస్తారు.

ఈరోజు "ఎంగిలిపూల బతుకమ్మ" అని పిలుస్తారు. ఈరోజు పప్పు, నువ్వులు, బెల్లం, చక్కెరకు ఫలహారంగా పెడతారు.

రెండవరోజు "అటుకుల బతుకమ్మ" అంటారు. ఈరోజు పప్పు, బెల్లం, అటుకులు ప్రసాదం చేస్తారు.

మూడోరోజున "ముద్దపప్పు బతుకమ్మగా" పిలుస్తారు. ఈరోజు ముద్దపప్పు బెల్లం ప్రసాదం చేస్తారు.

నాలుగవరోజు నానబియ్యం, ఐదవరోజు అట్ల బతుకమ్మ. ఆరవరోజు అలకం బతుకమ్మ.

ఆరో రోజును "అర్రెం" అంటారు. ఈరోజు ఎవరి ఇళ్ళల్లో వాళ్ళే బతుకమ్మ ఆడుతారు.

ఏడోరోజు "వేపకాయల బతుకమ్మ" ఎనిమిదవరోజు "వెన్నముద్దల బతుకమ్మగా" పిలుస్తారు.

తొమ్మిదోరోజున "సద్దుల" "బతుకమ్మగా" పిలుస్తారు.

Scanned with OKEN Scanner

## ఆశ్వయుజము (సప్తమి పాడ్యమి) :-

బతుకమ్మ ఆటలు ఆశ్వయుజమాసాన ప్రారంభిస్తారు. ఏ వాడకు ఆ వాడవారే ఆడవాళ్లు వాళ్ళ బతుకమ్మను ఆడుకున్నాక ఊరి బావుల దగ్గర, కొలను పక్కన, గ్రామదేవతల కోవెల ప్రదేశాలలో బతుకమ్మలు పెట్టి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కొడుతూ పాడుతూ ఆడతారు.

## ఆటలో లయ, చప్పట్లు :-

బతుకమ్మ ఆటలో ఓ ప్రత్యేకత ఉంది. ఓ పద్ధతి ప్రకారం అడుగులు వేస్తూ చప్పట్లు కొడుతూ గుండ్రంగా తిరుగుతూ వంగి లేస్తూ లయబద్ధంగా ఆడుతారు. ఆట, పాట, నాట్యం ఈ మూడింటితో పాటు పాటల్లో గొప్ప సాహిత్యం ఉంటుంది.

## బతుకమ్మ పాటలు :-

బతుకమ్మ పాటలు బాగా ఎంతో ప్రసిద్ధిగాంచినవి. ఆయా ప్రాంతాల పురాణాలు, చరిత్ర, ఆచారాలను, భాషను కలుపుకుని ప్రాంతీయ కథలతో ఉయ్యాలో అని, కోల్ అని, చందమామ అని, గౌరమ్మ అని, వలలో అని, వెన్నెలో అనే మాటలను చివరన చేరుస్తూ పాటలు పాడుతారు.

ఈ పండగకు ఆడపిల్లలు ఎక్కడున్నా పుట్టింటికి చేరుకుంటారు. తోబుట్టువులు, కన్నవారు ఆడపిల్లలకు కట్నకానుకలను బహూకరిస్తారు.

## సంబరాల ఎదురు చూపులు :

ఇద్దరక్క చెల్లెండ్లు ఉయ్యాలో ఒకూరికిచ్చిరి ఉయ్యాలో...
ఒకడే మాయన్న ఉయ్యాలో వచ్చన్నపోడు ఉయ్యాలో
వచ్చన్నవాడు ఉయ్యాలో చూసన్నవాడు ఉయ్యాలో
ఎల్లెల్లి వాగులు ఉయ్యాలో వరదమాయె ఉయ్యాలో

తల్లిగారింటికి వెళ్లడానికి అనుమతి :-

కలవారి కోడలు ఉయ్యాలో కలికి కామాక్షి ఉయ్యాలో
వంటింట్లో కూసుంది ఉయ్యాలో బియ్యమేరుతుంటే ఉయ్యాలో
అప్పుడే కామాక్షి ఉయ్యాలో అన్నవచ్చినాడు ఉయ్యాలో
కాళ్లకు నీళ్లిచ్చి ఉయ్యాలో కుర్చీలు వేసి ఉయ్యాలో
ఎందుకు చెల్లెలా ఉయ్యాలో ఏడువమ్మ నువ్వు ఉయ్యాలో
కట్టుకో బట్టలు ఉయ్యాలో పెట్టుకో సొమ్ములు ఉయ్యాలో

మల్లెలాటలు ఉన్న ఉయ్యాలో ఓ మామగారు ఉయ్యాలో
మాయన్న వచ్చిండు ఉయ్యాలో మమ్మంపరాదా ఉయ్యాలో
నానెరుగ నానెరుగ ఉయ్యాల్లో మీ అత్తనడుగు ఉయ్యాలో
పత్తి తోటలు ఉన్న ఉయ్యాల్లో ఓ అత్తగారు ఉయ్యాలో

శ్రమ జీవనం :-

శ్రీరాముడు మోటగొట్టు వలలో
సీతా నీళ్లగట్టు వలలో
రఘురాముడు నారుగొట్టు వలలో
జానకి నాటుబెట్టు వలలో....

ద్ద బతుకమ్మను చేసి ఇంటికి వచ్చేటప్పుడు :-

ఏమేమి పువ్వొప్పునో గౌరమ్మ ఏమేమి కాయొప్పునో గౌరమ్మ
తంగేడు పువ్వొప్పునో గౌరమ్మ తంగేడు కాయొప్పునో గౌరమ్మ...

## తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ :-

తెలంగాణ ఉద్యమకాలంలో బతుకమ్మ ప్రస్తావన, ఆటపాట సమావేశం కేవలం ఆశయాన్ని కాదు. బతుకమ్మ ఆట, పాటలో, ఉద్యమం ఒక ఆయుధరూపమై ఎదిగింది. ఉద్యమంలో కూడా స్త్రీలను భాగస్వాములను చేసింది. మహిళలు బోనం, బతుకమ్మలను ఎత్తుకొని వచ్చి పోరాట బిడ్డలకు స్వాగతం చెప్పి నుదుటన వీరతిలకం దిద్దారు.

## బతుకమ్మ - పర్యావరణం :-

బతుకమ్మ ప్రకృతిలో ముడిపడిన పండుగ. పువ్వులను దేవుళ్ళుగా కొలవడం, ఆమె బతుకులను కథలుగా పాటలుగా పాడుకోవడం ఒక్క తెలంగాణ ప్రజలకు మాత్రమే చెల్లింది.

* ఇంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మకు తెలంగాణాలో ఎక్కడా గుడి కనిపించదు. ఎవరికీ బతుకమ్మ పేరు పెట్టుకోరు.

* బతుకమ్మ పేర్పులో వాడే ఆకులు, పూలు, మూలి ఔషధాలు. వాటిని చెరువుల్లో కలపడం వల్ల నీటిశుద్ధి జరుగుతుంది.

* అందుకే బతుకమ్మ పండుగ ప్రకృతి పండుగ అయింది.